ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 18.05.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఓస్లో నగరంలో నార్వే ప్రధానమంత్రి జోనాస్ గహర్ స్టోరే తో ప్రతినిధుల స్థాయి చర్చలు జరిపారు.

2. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వియత్నాం, దక్షిణ కొరియా దేశాలలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించడమే లక్ష్యంగా పర్యటిస్తున్నారు.

3. ప్రస్తుత వేసవి తీవ్రత, వడగాల్పులపై ఆయుష్ మంత్రిత్వ శాఖ దేశ ప్రజలకు పలు సూచనలను జారీ చేసింది.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్ మరికొద్ది సేపట్లో ప్రారంభమవుతుంది.

**EVE PM NORWAY**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఓస్లో నగరంలో నార్వే ప్రధానమంత్రి జోనాస్ గహర్ స్టోరే తో ప్రతినిధుల స్థాయి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా భారత్-నార్వే సంబంధాలను 'గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్ నర్ షిప్' స్థాయికి పెంచేందుకు ఇరువురు నేతలు అంగీకరించారు. క్లీన్ ఎనర్జీ, బ్లూ ఎకానమీ, గ్రీన్ ట్రాన్సిషన్ రంగాలలో పరస్పర సహకారాన్ని పెంపొందించడంలో ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుంది. పెట్టుబడులు, పునరుత్పాదక ఇంధనం, విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాలు, కృత్రిమ మేధ, అంతరిక్షం, ఆర్కిటిక్ ప్రాంతాలలో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని వారు నిర్ణయించారు. గత ఏడాది అమలులోకి వచ్చిన భారత్-EFTA

ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం - సాంకేతిక సహకారం, ఉపాధి కల్పనకు అపారమైన అవకాశాలను అందిస్తుందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. గత ఏడాది పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి కారణంగా వాయిదా పడిన తన నార్వే పర్యటనను గుర్తు చేసుకుంటూ, ఆ కష్టకాలంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌కు అండగా నిలిచిన నార్వేకు నరేంద్రమోదీ కృతజ్ఞతలు తెలిపారు. రెండు ప్రధాన సముద్ర తీర దేశాలుగా నౌకాదళ భద్రత, సామర్థ్య పెంపులో కలిసి పనిచేస్తామని చెప్పారు. అంతర్జాతీయ నియమాలను తాము విశ్వసిస్తామని, ఏ సమస్యనూ కేవలం సైనిక ఘర్షణల ద్వారా పరిష్కరించలేమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ సంస్థల సంస్కరణలతో పాటు, ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించడానికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయని నేతలు పునరుద్ఘాటించారు.

NSD

**PM - ITALY VISIT**

ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఇటలీ రాజధాని రోమ్ నగరానికి చేరుకుంటారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ఆహ్వానం మేరకు ఆయన అక్కడ రెండు రోజుల పాటు పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా మోదీ, జార్జియా మెలోనితో ద్వైపాక్షిక చర్చలు జరపడంతో పాటు ఇటలీ అధ్యక్షుడు సెర్గియో మట్టరెల్లాను కూడా కలుసుకుంటారు. ఇరు దేశాల మధ్య వర్తక, పెట్టుబడులను మరింత పెంపొందించడానికి మోదీ అక్కడి వ్యాపారవేత్తలతో సమావేశమవుతారు. ఇటలీ ప్రధానితో జరిగే ప్రతినిధుల స్థాయి చర్చల్లో సముద్ర తీర భద్రత, పటిష్ట సంబంధాలపై ప్రధానంగా దృష్టి సారిస్తారు.

NSD

**EVE RAJNATH- VISIT**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వియత్నాం, దక్షిణ కొరియా దేశాలలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించడమే లక్ష్యంగా పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ముందుగా వియత్నాం రాజధాని హనోయి చేరుకున్నారు. రాజ్‌నాథ్ సింగ్ ఆ దేశ రక్షణ మంత్రి జనరల్ ఫాన్ వాన్ గియాంగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని పెంపొందించడంతో పాటు వ్యూహాత్మక సైనిక సహకారాన్ని పెంపొందించడం, రక్షణ

పారిశ్రామిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, సముద్ర తీర ఉమ్మడి సహకారాన్ని పెంపొందించడంపై ఈ పర్యటనలో ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు.

ఆ తర్వాత రాజ్ నాథ్ సింగ్ దక్షిణ కొరియా పర్యటనకు వెళతారు. అక్కడ దక్షిణ కొరియా రక్షణ మంత్రి అన్ గ్యు-బాక్‌తో ద్వైపాక్షిక చర్చలు నిర్వహిస్తారు. ఇరు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని సమీక్షించడంతో పాటు పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై వారు అభిప్రాయాలను పంచుకుంటారు.

NSD

**CBI - NEET CASE**

నీట్ పరీక్ష పేపర్ లీకేజీ కేసులో సీబీఐ దర్యాప్తును వేగవంతం చేస్తూ ఇప్పటి వరకు ఢిల్లీ, జైపూర్, గురుగ్రామ్, నాసిక్, పూణే, లాతూర్, అహిల్యానగర్ ప్రాంతాల నుండి పది మంది నిందితులను అరెస్ట్ చేసింది. గత 24 గంటల్లో వివిధ ప్రాంతాల్లోని ఐదు చోట్ల సీబీఐ సోదాలు నిర్వహించి, పలు కీలక పత్రాలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుంది. పరీక్షకు ముందే లీకైన కెమిస్ట్రీ, బయాలజీ పేపర్ల లీకేజీకి గల అసలు మూలాలను ఇప్పటి వరకు జరిగిన విచారణలో అధికారులు గుర్తించారు. ఈనెల 3వ తేదీన జరిగిన నీట్ పరీక్ష - పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో రద్దయిన సంగతి తెలిసిందే.

ఈ కేసులో భాగంగా లాతూర్ ప్రధాన కేంద్రంగా తొమ్మిది శాఖలతో నడుస్తూ, విద్యార్థులకు నీట్ యూజీ కోచింగ్ ఇచ్చే ప్రముఖ RCC కోచింగ్ ఇన్‌స్టిట్యూట్' అధినేత ప్రొఫెసర్ శివరాజ్ మొటేగావ్‌కర్ ను సీబీఐ అరెస్ట్ చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీతో సంబంధం ఉన్న కెమిస్ట్రీ లెక్చరర్ పి.వి. కులకర్ణితో ఈయనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది.

NSD

**JOSHI-MNRE MEET**

కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి భారతదేశ స్వచ్ఛ ఇంధన పరివర్తన ప్రణాళికపై చర్చించడానికి ఈరోజు మంత్రిత్వ శాఖ అధికారులు, అంతర్జాతీయ

సోలార్ అలయన్స్ ప్రతినిధులు, పునరుత్పాదక ఇంధన రంగానికి చెందిన ముఖ్య భాగస్వాములతో సమావేశమయ్యారు. ఈ ఏడాది నవంబర్ లో జరగబోయే 'భారత్ పునరుత్పాధక ఇంధన సదస్సు' గురించి ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు మంత్రి జోషి సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పరిశ్రమల అధినేతలు, విధాన నిర్ణేతలను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ఈ సదస్సు ఒక వేదికగా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. పునరుత్పాదక ఇంధనం, వాతావరణ కార్యాచరణలో భారతదేశం సాధిస్తున్న ఎదుగుదలను ప్రపంచానికి చాటిచెప్పడానికి, అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి ఈ సమ్మిట్ ఎంతగానో దోహదపడుతుందని మంత్రి వివరించారు.

NSD

**JITENDRA - US DELEGATION**

అమెరికా ఉన్నత స్థాయి పరిశ్రమల ప్రతినిధి బృందం ఈరోజు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌తో సమావేశమై, భారత అణు రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు, పారిశ్రామిక భాగస్వామ్యాలపై చర్చించింది. ఇందులో అమెరికా అణు పరిశ్రమ ప్రతినిధులు, భారత్-అమెరికా పౌర అణు ఇంధన సహకార అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇరుదేశాల మధ్య సైన్స్, క్లీన్ ఎనర్జీ రంగాల్లో బలమైన భాగస్వామ్యం ఉందన్నారు. 'యూఎస్-ఇండియా ట్రస్ట్' తీసుకొనే చర్యలతో సరికొత్త సాంకేతికతల్లో సహకారం పెరుగుతుందన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యాల్లో భాగంగా, ప్రస్తుతం ఉన్న 8.8 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యాన్ని 2047 నాటికి 100 గిగావాట్లకు పెంచడమే భారత్ లక్ష్యమని చెప్పారు. ఈ వృద్ధి వల్ల గ్లోబల్ పార్ట్ నర్ షిప్‌లు, తయారీ, పరిశోధన రంగాలలో భారీ అవకాశాలు లభిస్తాయని ఆయన వివరించారు.

NSD

**AYUSH ADVISORY-HEATWAVE**

ప్రస్తుత వేసవి తీవ్రత, వడగాల్పులపై ఆయుష్ మంత్రిత్వ శాఖ సమగ్ర ప్రజారోగ్య సలహా పత్రాన్ని జారీ చేసింది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం, కాటన్ దుస్తులు ధరించడం,

ఎండలో తిరగకపోవడం, పండ్ల రసాలు తీసుకోవడం వంటి జాగ్రత్తలను సూచించింది. కళ్లు తిరగడం, తలనొప్పి, స్పృహ తప్పడం వంటి వడదెబ్బ లక్షణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర స్థితిలో 108, 102 నంబర్లను సంప్రదించాలని పేర్కొంది. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, కార్మికులకు ప్రత్యేక సంరక్షణ అవసరమని తెలిపింది. వడగాల్పులను తట్టుకోవడానికి ఆయుర్వేదం, హోమియోపతి వంటి ఆయుష్ విధానాల ద్వారా మజ్జిగ, కొబ్బరినీళ్లు, నింబుకఫల పానకం వంటి సాంప్రదాయ పానీయాలను, అలాగే పుచ్చకాయ, దోసకాయ వంటి చలవచేసే ఆహార పదార్థాలను రోజువారీ డైట్‌లో చేర్చుకోవాలని ఆయుష్ శాఖ సిఫార్సు చేసింది.

NSD

**EVE. IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య రాత్రి 7 గంటల 30 నిమిషాలకు మ్యాచ్ జరుగుతుంది. ప్రస్తుత పాయింట్ల పట్టికలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 14 పాయింట్లు సాధించి మూడో స్థానంలో, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు 12 పాయింట్లు సాధించి ఐదో స్థానంలో నిలిచింది. టాప్-4 లో చోటు దక్కించుకోవడానికి ఈ జట్టుకు ఇంకా అవకాశాలు ఉన్నాయి.

NSD

**IMD WEATHER**

ఈనెల 26వ తేదీన కేరళంలో నైరుతి రుతుపవనాలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దీనికి నాలుగు రోజులు అటూ ఇటూగా ఋతుపవనాలు ప్రవేశిస్తాయని, రాబోయే 2 నుండి 3 రోజుల్లో ఆగ్నేయ అరేబియా సముద్రం, నైరుతి ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, అండమాన్ నికోబార్ దీవులు, అలాగే తూర్పు మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండి పేర్కొంది.

**NSD**

**SANJIO EP-II 18.05.2026**

**EVE PM NORWAY**

Prime Minister Narendra Modi and Prime Minister Jonas Gahr Støre held restricted and delegation-level talks in Oslo. The two leaders agreed to elevate India-Norway relations to a Green Strategic Partnership, marking a significant milestone in enhancing cooperation in the fields of clean energy, blue economy and green transition. During the talks, the leaders reviewed the entire spectrum of bilateral relations and agreed to further strengthen cooperation in areas including trade and investment, blue economy, circular economy, renewable energy, education, science and technology, artificial intelligence, space and the Arctic region. Both leaders also noted the vast opportunities arising from the India-EFTA Trade and Economic Partnership Agreement, particularly in trade, technology collaboration and job creation.

Following the talks, the two leaders issued a joint press statement. Prime Minister Narendra Modi recalled that he was scheduled to visit Norway last year, but the visit had to be postponed due to the terrorist attack in Pahalgam. He thanked Norway for standing firmly with India against terrorism during that difficult period and described it as a reflection of true friendship.

Prime Minister Modi said the India-EFTA Trade and Economic Partnership Agreement, which came into effect last year, serves as a blueprint for shared progress and prosperity between India and Norway. The Prime Minister also welcomed Norway's decision to join the Indo-Pacific Oceans Initiative. He said that as two major maritime nations, India and Norway will further strengthen cooperation in marine economy, maritime security and capacity building. Mr Modi said that both India and Norway believe in a rules-based international order, dialogue and diplomacy. He noted that no issue can be resolved through military conflict alone. Referring to the situations in Ukraine and West Asia, he said both countries support all efforts aimed at early restoration of peace. Mr Modi also emphasized that reform of global institutions is essential to address emerging global challenges. He said India and Norway share a strong commitment to eliminate terrorism in all its forms and manifestations.

The two Prime Ministers also exchanged views on regional and global issues. Prime Minister Jonas Gahr Støre conveyed strong support for India's and the global fight against terrorism. The leaders also agreed to enhance cooperation in multilateral fora.

**<>>> MEA "X"/ 1749**

**SANJIO :: LAXMI EP-II 18.05.2026**

**PM - ITALY VISIT (V/C)**

On the last leg of his five-nation visit, Prime Minister Narendra Modi will arrive in Rome, Italy, on a two-day state visit tomorrow at the invitation of his Italian counterpart, Ms Georgia Meloni.

Prime Minister Modi will have bilateral talks with Prime Minister Meloni. He will also call on the President of Italy, Sergio Mattarella. Mr. Modi is scheduled to hold talks with business leaders to further promote trade and investment between the two countries. More from our correspondent:

**(V/C-SUPERNA BHATIA)**

***Prime Minister Narendra Modi will be in Italy on the 19th and 20th of this month. This visit is the final stop of a five-nation tour which aims at enhancing India's strategic partnership across various sectors. Mr. Modi will hold delegation-level talks with the Prime Minister of Italy with a focus on maritime security and strong connectivity. Italy gives India access not just to Europe, but also to the entire Mediterranean region. It is significant in view of the supply chain partnership and the defence partnership. This five-nation visit has been far more than diplomacy; it is about securing India's future energy routes, AI partnership, semiconductor access, defence manufacturing and global interests. -This is Superna Bhatia for Akashvani from Rome, Italy.***

**<>Superna Bhatia/Italy/MAIL/1751**

**SANJIO EP-I 18.05.2026**

**EVE RAJNATH- VISIT**

Defence Minister Rajnath Singh has reached Hanoi, Vietnam this afternoon. He is on a two-nation visit to Vietnam and South Korea from today. In a social media post, the Minister said that he is looking forward to visiting the two Asian nations to further expand the scope of bilateral engagement. He said, the focus will be on deepening strategic military cooperation, strengthening defence industrial partnerships, boosting maritime collaboration and promoting peace and stability in the Indo-Pacific region.

During his visit to Vietnam, Rajnath Singh will hold bilateral talks with the Minister of National Defence of Vietnam, General Phan Van Giang. Mr Singh's visit also coincides with the 136th birth anniversary of former President of Vietnam Ho Chi Minh, on 19th May. In South Korea, the

Defence Minister will hold bilateral talks with the Minister of National Defence of South Korea, Ahn Gyu-back. The Ministers will review defence cooperation between the two countries and explore new initiatives to further strengthen bilateral engagements. They will also exchange views on regional and global issues of shared interest.

**<><>DIPENDRA/1539**

**SANJIO EP-I 18.05.2026**

**JITENDRA - US DELEGATION**

A high-level U.S. industry delegation today held discussions with Science and Technology Minister Dr. Jitendra Singh, on emerging opportunities for private investment and industry collaboration in India's Nuclear sector. The delegation visits, brought together senior representatives from the U.S. nuclear industry, business stakeholders and officials associated with India-U.S. cooperation in civil nuclear energy and advanced technologies.

Speaking on the occasion, Dr. Singh said that India and the United States today share a strong and future-oriented partnership in science, technology, clean energy and emerging sectors. He said, the launch of the U.S.-India TRUST Initiative has opened new avenues for collaboration in critical and emerging technologies. Referring to India's long-term clean energy goals under the vision of Viksit Bharat 2047, Dr. Singh said India aims to increase its nuclear power capacity from the present 8.8 Giga Watt to 100 Giga Watt by 2047. He said India's rapidly growing nuclear energy programme is creating major opportunities for global partnerships in manufacturing, technology cooperation, supply chain integration and advanced research.

**<><>DIPENDRA/1632**

**SANJIO EP-I 18.05.2026**

**JOSHI-MNRE MEET**

Union Minister for New and Renewable Energy Pralhad Joshi today met officials of the Ministry, International Solar Alliance and key stakeholders from the Renewable Energy ecosystem to discuss the roadmap for advancing India's Clean Energy transition. In a social media post, Mr Joshi said that discussions were held regarding the Bharat Renewable Energy Summit scheduled in November 2026. The Summit will serve as a major global platform bringing together international investors, industry leaders and policymakers to strengthen partnerships and

showcase India’s growing leadership in renewable energy and climate action.

**<><>DIPENDRA/RISHU/1731**

**SANJIO EP-I 18.05.2026**

**CBI - NEET CASE**

CBI has arrested ten accused so far in NEET paper leak case from Delhi, Jaipur, Gurugram, Nasik, Pune, Latur and Ahliyanagar. In the last 24 hours, CBI has also conducted searches at five locations at various places and seized several incriminating documents, Laptops, and mobile phones. The investigation conducted so far has brought out the actual source of the leakage of Chemistry and Biology papers which were circulated before the exam. Earlier, the examination conducted on the 3rd of this month was cancelled following allegations of a paper leak.

The agency has arrested the owner of RCC Coaching Institute Prof Shivaraj Motegaonkar in the NEET Paper leak case. He is running this institute which gave coaching to the students for NEET UG examination. It has nine branches with main branch at Latur. He is also close to P V Kulkarni, Chemistry Lecturer, who is associated with National Testing Agency.

**<><>DIPENDRA/1730**

**SANJIO EP-I 18.05.2026**

**AYUSH ADVISORY-HEATWAVE**

The Ministry of Ayush today issued a comprehensive Public Health Advisory on Extreme Heat and Heatwave for the current summer season. The advisory emphasizes adequate hydration, avoiding direct exposure to sunlight during peak hours, use of light cotton clothing, and consumption of seasonal fruits and fluids rich in electrolytes. It cautions citizens to remain alert for danger signs of heat-related illnesses such as dizziness, headache, nausea, altered mental status, high body temperature, dehydration, seizures and fainting. Heatstroke has been identified as a medical emergency requiring immediate medical attention. The advisory recommends promptly calling emergency helplines 108 and 102 in severe cases. The Ministry said, the advisory has been issued for the general public, vulnerable groups, employers, workers, and participants in mass gatherings and sports events to safeguard themselves against heat stress

and heat-related illnesses. It emphasizes that infants, children, pregnant women, elderly persons, outdoor workers, and individuals suffering from chronic illnesses such as heart disease and hypertension are particularly vulnerable during heatwave conditions and require special care and monitoring. Special precautions have been advised for workplaces, public gatherings and outdoor activities, including provision of shaded rest areas, regular hydration breaks, acclimatization measures for workers, and awareness generation regarding symptoms of heat stress.

The advisory also incorporates traditional wellness and preventive measures from various Ayush systems including Ayurveda, Siddha, Yoga, Unani and Homoeopathy for combating heatwave conditions. It has recommended cooling dietary practices, intake of hydrating beverages such as buttermilk, coconut water and lemon-based drinks, and use of traditional preparations including Nimbukaphala Panaka, Amra Prapanaka and Chincha Panaka to help regulate body temperature during extreme heat. It further encourages the public to include hydrating and cooling traditional food items such as cucumber, watermelon, lime, musk melon, ash gourd and tomatoes in their daily diet during the summer season.

**<><>DIPENDRA/RISHU/1622**

**SANJIO EP II 18.05.26**

**EVE. IPL CRICKET**

In IPL Cricket, Hosts Chennai Super Kings will take on Sunrisers Hyderabad at MA Chidambaram Stadium. The match is scheduled to begin at 7:30 PM.

In the latest standings, Sunrisers Hyderabad are currently placed third with 14 points from 12 matches, having won seven matches so far and remain firmly in the playoff race. Chennai Super Kings are fifth with 12 points from as many matches, having registered 6 wins this season and remain in contention for a top-four finish.

Last night, Hosts Delhi Capitals kept their playoff hopes alive with a thrilling five-wicket win over Rajasthan Royals. With this win, Delhi Capitals moved up from eighth to seventh in the IPL 2026 points table.

In another match, Royal Challengers Bengaluru became the first

team to qualify for the playoffs beating Punjab Kings by 23 runs in Dharamsala.
**<><><> VIKAS/CB/NET/1629**